
# ముద్రారాక్షసం

**పుచ్చా పూర్ణానందం**




( వుదజౌవ 'ప్రింటర్స్ యర్రర్' యీ వ్యాసానికి ప్రేరేపణ, ప్రోత్సాహం )

భూపతనమంకాగానే నా రోదనలో నాకానొక వినూత్న ఆవేదన, ఆకలి ఉంది. నీమకవితాపితామహుడు నామాతామహుడు అయిన మల్లన్న దీక్షితులు కనిపెట్టారట. అప్పుడే దీవించారట నీది ఆకలి యేడ్పు కవిత సప్త సముద్రాలు దాటుతుందని సప్తద్వీపాలు వ్యాపిస్తుందని, జగద్విఖ్యాతి తెస్తుందని. సొంతం బొడ్డూడకపూర్వమే బుల్లి అయ్యగారు దొడ్డకవిత్వం చెప్తాడని కంట్రీ మిడ్‌వైఫ్ చెప్పిందట. బారసాలలో కామేశ్వర సోమయాజులుగారు నామకరణం చేస్తూనే కవికామన్న అనుమ నామం తగిలించారట. వశిష్ఠదివ్యదృష్టితో. పురిటి కంపువదలక పూర్వమే వో గోసాయి చూచీచూడటంతోనే యీ శిశువు ఆశుకవి అవుతాడని ఆశీర్వదించాట్ట. ప్రశ్నలు చెప్పే కోయ యీ బిడ్డ గేయకవి అవుతాడన్నాడట. ఓ శ్రాద్ధువేళ రోజా రాత్రిళ్ళు లేచి యింటిపెంకు లెగిరేటట్టు రోదన సంధిక విప్పుతుంటే నాదకట్టు వాళ్ళకు నిద్రాభంగం జరుగుతుంటే వాళ్ళు కాముడుతప్పక విప్లవకవి కాగలడన్నారట. మా అగ్రహారం వీధిబళ్ళో పంతులు మిగతా పిల్లకాయల్ని మీరు అగ్రహారపు బడితలురా. అక్షరపుముక్క అబ్బుదురా అంటూ తొడపాశం పెట్టూ కోదండం వేయిస్తూ కామకవీ అని వెన్నుతట్టేస్తూ నిత్యం నాచేత తన చిలుగుడు చర్మం గోకించుకునేవాడు ఎందుకంటే ఆయన వప్పచెప్పమని యిచ్చిన పద్యాలలోవున్న కవిత్వమునకు నా పైత్యం కొంత జోడించి యేమిటో చదివేవాడ్ని. కొందరు దివ్యజ్ఞులు నాక అర్థాయుష్షు మహాకవి వటి వయస్సులో పెండ్రాడే ప్రయాణం చేస్తే నేను అతని తాలూకు ఎంటోనగు అన్నారు ఆడిటర్సు అదిక రెక్టు అన్నారు


అలా దిన దిన ప్రవర్ధమానమగు మా హైనార్టీ వెళ్ళేలోపల మూడు మహా పెన కావ్యాలు వ్రాశాను. భేష్ శహభాష్, వహ్వా అన్నది త్రిలింగదేశమంతా. డిమాండు పెరిగి తెనుగు బెస్టును దగ్గర పెట్టుకుని మూన్నాళ్ళకో పుస్తకం రిలీజు చేశా. అర్థభవనంలో ఇడ్లీకి వలె వాయదింపక పూర్వమే అర్థమైన అర్థాలు. ప్రెస్‌లో వుండగానే కాపీలు క్లోజ్ ప్రూఫులు చూచే తీరిక లేదు వోపిక లేదు. అమెరికన్ స్ర్కై(స్కే)పర్‌లాగా కీర్తిసౌధం పెరుగుతున్నది. మరోప్రక్క ప్రమాదమూ సంభవిస్తున్నది అచ్చుతప్పులు తుప్పలు తుప్పలుగా ఎడిషన్ ఎడిషన్‌కు కొత్తకప్పుల యెడిషన్ విషయంకంటె యెర్రాటా యెదిగింది. అప్పటికి గ్రాంధిక భాషలో శ్రీకారం చుట్టి క్రమేపి గ్రామ్యం, శిలిక, వ్యావహారిక వాడుక, ప్రజా, బజారు, సకల భాషలకు పురోగమించాక సమూహాలను వినావుగానూ అర్థంగానూ చీల్చి పెద్దమాటల్ని పెళ్ళిసిమెంటుకట్టి మారెడ్డిఫుకేసా అయినాయి ఎంతలో జీబరు యధాశక్తి వింతసృష్టి చేస్తూనే వున్నారు కవిబ్రహ్మ సృష్టికి. ప్రింటరు విశ్వామిత్ర ప్రతిసృష్టి. వట్టుమది కరావకి రేఫశకటరేఫ సూక్ష్మం నాకేలేవు. నాతోపాటు వారికీ వ్వేచ్ఛే. కృతజ్ఞతకు కృతఘ్నతకూర్చితే బాధే దురాత్మ అని వ్రాస్తే ప్రథమముద్రణలో దుర్మాతా, నవరించగా ద్వితీయ ముద్రణలో దుత్మారాగా మారినది. ఎలా వేగటం వీళ్ళతో. పెద్ద మనుష్యుల పూర్తిపేర్లు జాగ్రత్తగా వ్రాత ప్రతిలో వ్రాస్తే ఎ. కె. రావు. సి. కె. రావు అని సంక్షిప్తనామాలా వాళ్ళేమను

ఉంటారు! స్వరాజ్యం, స్వరాష్ట్రం వచ్చాక పంక్చుయేషన్ చదువుకున్నవాళ్ళే పాటించటంలేదు. కామాలు, సెమికోలన్లు, ఫుల్‌స్టాపులు లేకుండా ప్రగతి మార్గాన అదేపనిగా పోతున్నాయి. కనుక ప్రింటర్లు వాటిని యెగరవేయవచ్చు. దశరథుడు, దశకంఠుడు వొకదానికొకటి వేస్తాడు! ఏంపర్లు? వెంకన్న తండ్రి రామన్న అని సుస్పష్టంగా వ్రాస్తే రహిమాన్ వేస్తాడు! ఇతగాడి హిందూ ముస్లిం సమైక్యత నాటికలో పాదిస్తాడు. నా హీరోని తురక తండ్రికి దత్తత చేస్తాడు! స్పెల్లింగ్ దోషాలు సేమాచూచీ చూడనట్లు వూరుకుంటాం. ఆహ్లాదకరంకు అహ్లాదకరం, చకోరాక్షికి చకోరవక్షి; సాదరంకు శ్రాద్ధం దొర్లాయి అడిగితే పొరబాటు అన్నారు. కాకతీయం అనివుంటే కాకతాయతీయం అని మార్చేస్తాడు! యిదేమన్నా సర్వే గొలుసా, లింకులు తగిలించటానికి! పుసన్‌లో "పు" తరువాత జాగా యిచ్చి "మన్న" అంటాడా! పీడెపడో షమన్ హిటర్!

కథానాయికి విశాలాక్షిని మీసాలవక్షి అని ముద్రిస్తాడు! స్త్రీ సాహసం కాకపోతే. తనమీన తను మీసాలుంటే మొగాడిగా జావాయి అని పిల్చుకోమన. అసుకుమార కోమలాంగికి మీసాలుపెట్టి మగరూపు తెస్తాడా. రసభంగ చేశాడు పేరాగ్రాఫ్‌కి హదూపదూ వుండొద్దూ పాడిపోయింది మహాకాలోకం నన్ను చూచి మెటికలు విరవదూ! గట్టివార్నింగు యిచ్చా. ఇలాంటి పొరపాటులు రిపీట్ కావటానికి వీల్లేదని అల్టిమేటం యిచ్చా.

---

సాధారణ నామ సంవత్సరమంతా అసాధారణ శ్రమచేసి రచయిత చిత్తుగా వ్రాసి ఆదర్శదర్శని అను పేరుతో కొత్త కథలసంపుటి ఉగాదినాడు విడుదల చేశా. ఈ దెబ్బతో యువార్డ్, ప్రైజ్, టైటిల్ వొకలకారందాకా లక్ష్మీ ప్రసన్నమో గ్యారంటీ అని పులకాలపడుతూ ఆఫీసులో అఫర్నూన్ సెలవు పెట్టి అరనిమిషంలో డ్రెస్ మార్చి స్వీట్ హౌసుకు టీ చెప్పి సాంబెంగాలి పంచెకట్టి చేత్రో ఉడుకుముట్టించి




సరికొత్త కాపీ చేతబట్టి నడకకుర్చీలో కదుంతవించిపేశితా. ప్రింటర్ప్ డెవిల్ కాదు కాదు ఇహౌసపదసమే. కంపోజిటర్ప్ రాక్షసానందంతో వెక్కిరిస్తూ మనో నేత్రానికి అగుపించారు ముద్దెపుటలు పోశాయి. కష్టించి కట్టుకొన్న కీర్తిసౌధం పునాదులతో సహా కంటా పొరంలేపారు ముద్రారాక్షసులు. మోహనాంగిని మోసి మన్మధరావు తలవేసెను. నేను వ్రాసే వూసెను. ఆమెహృదయం బట్టర్ అని వుంటే బిటర్‌గా మారుస్తాడా! మాంధం జబు కాకిముంజకు యేమన్నా దగ్గరత్వం తగలనివా ప్రేక్షకులవండగల. వివాహం అయిన శ్రీమాసాంకే గుమ్మడిపండువంటి బిడ్డ కలిగెను అని నేవ్రాస్తే అంకెతల క్రీడలు చేస్తాడా. ఏమిటీ దౌష్ట్యం! స్వయంవరానిక్కి సరోవరానికి తేడా తెలియక వాడివాళ్ళు దగ్గరవుంటేగా!

పెత్తందారు ఆదర్శగ్రామంలో సింహం అని నేవ్రాస్తే గ్రామసింహం కాజన్ చేస్తాడా! పెత్తందారు సదపది పరపదిగా పెట్టుకొని వేలుపురు చెత్తపోరులుగా తయారైరి. నేను వ్రాసిన 'ఉత్తమ' మీద చెత్త వేశాడు. అతని అదృష్టం కొలది దళమగ్రహం జామాత లభించెను. 'దళ గల' అని నేవ్రాస్తే దానిని గ్రహించి ప్రయోగించాడూ! జనరల్ బోడమిటంపి

వాషేజింగ్ కమిటీ రెండు మూడు చోట్ల అలంకరించాడు బహుళ తమోక్రసీయి గాడ్కి నడదు కాటోలు అనుకున్నా నర వ్యతి పునక కారాగారం ప్రాంతంలో త్సవంలో పెత్తందారు స్పీచ్. 'యువతీ యువకులకు రేపికటి వున్నదని తెలియాలి.' నేను రేపొకటి అని స్పష్టంగా వ్రాస్తే యీ ఖర్మయేమిటి! పీపో అను కొని యింకా తిరగేశా. గురుముఖంగా చెప్పుకోలేకపోయినా గ్రామమిరాసీ యీ బ్రాహ్మడు కాళయుక్తంగా వాయించెను. అని నా వ్రాతలో లెజిబుల్‌గా వుంటే 'సభికులు అతనిని కాళయుక్తంగా వాయించిరి' అని యీ కంపోజిటర్ శిఖామణి సవరణ పీడియెదం. తనదేమి పోయింది, నేనావూరు వెళ్తే నన్ను ఆ మేళగాళ్ళు కాషామర్వా వాయించేరూ! ఇవి చాలకా అన్నట్లు నాలుగైదు గుప్పెళ్ళ సున్నాలు అరసున్నాలు మొత్తం వ్యాసంలో విరజిమ్మాడు. అవి పెళ్ళి అనవసరమైన చోట అసందర్భంగా అతుక్కున్నవి. ఆ గ్రామంలో యిప్పుడు కరణం నివాసం లేకపోతే యితగాడు వ్యాకరణాన్ని పోస్టుచేశాడు. సున్నాలతో వూరు మెత్తానికి సున్నం కొట్టాడు! సున్నాల దెబ్బతో నా సహనం సన్నగిల్లింది. ఈ తుంటరి నా వోర్పుతూ హ్నారబట్టిస్తాడు.

పెత్తందారు మొగం పాలుకొత్తుంది, అవి వేమన్న వే యింకో 'షా' జత చేస్తారా? కావే ఏది కవ్వపియ్యా ఆ విదు షిమణి రెండుజడలూ సహజాకోణములు, పవరములు కావు అవి వ్రాసి వుంచే కోణములు కావు పవరములు అవి పవరిస్తారా? ఆ ఊరు వెళ్ళను. ఏది మాదు పవరిస్తారు కూడికలు, తీసివేత హెచ్చువేత- ఏటితో విరుద్ధాలు, పెద ద్దాలు, వాహమాటువేత గనక దరిలే హౌకు దగ్గరపెట్టుకుని కూర్చుకాడు. భాషలో, భావంలో విప్లవం తెచ్చి వ విప్లవకారులలో నేనొకరినని గర్విస్తుంటే యితడు లిపిలో ముద్రణలో విప్లవజ్యోతి వెలిగిస్తున్న అక్షరలింగం. తాటిచెట్టు ఎక్కేవాడుంటే తలదన్నే వాడుంటాడని తెల్పు తిమింగలంతో పాటు తిమింగల గిలం, తిమింగల గిలగిలం వుంటవి మనకా అనిస పెం టూ పేజీ తిప్పా వతలో టాడిన దముక యిదు వకో జపీదేవి ఎవికీ గర్వంగా వ్రాపే 'స' మెస్మరైజ్ చేసి 'గో' అస్తావంలో చూపిం చాడు వాకు ముచ్చెమటలు పోసినై, పరీక్షచేసేక సోయి క్రిటికులు యీ బుక్కు ముక్కలు ముక్కలుగా పరికిస్తారే. ఇవా మిత్రా పౌటాలికే కథ బెదురుకమ్మినై. ఏదెవతో [illegible] బడిలిమిట్ తరవాయు వేగ. మనోవేగాలతో పరిగెడుతున్నవాడు వాక్కాతత కథచక్రాలకు బ్రేక్ వేసి క్షిగ్ర తో ఆగేవాడు యీ ఆ కాబుక్షంత వృుడు కాడు. షవరి టెంపరేచర్ పెంచే సింది వెన్నెంటవే వెళ్ళి యీ షష్టముద్రా రాక్షసుడను రామకీర్తన పాడుతూ గృహిణి టీపాయిపై పెట్టిన టీ ముట్టనే లేదు ఆరిపోయిన సిగార్ కాష్టమును వెలి గించలేదు, లోపనున్న యిల్లాలికి చెప్ప లేదు. పాదరక్షలు తొడగలేదు. నత్యం బును కోబురమ్మని పిల్వలేదు, పిల్చి బద్దంముందు నిలబడలేదు చెదిరినముంగు రులు సవరించలేదు, హస్తములో విప్ప కము పీకలేదు రిక్షాయో టాక్సీయో లేదు. పరుపుమాటత పరిగె. అమాంతంవున్న పళంగా బయలుదేరితే పుష్టకంహోజబర్


*With best compliments from*

**Phone : 21833**

# Sri Ganesh Automobiles

***Specialists in :***

AMBASSADOR,
FIAT,
WILLYS JEEP &
ALL ENGLISH CAR PARTS

Trunk Road :: GUNTUR-1



*With best compliments from*

Tel ; 'HONESTY' Phone : 75017

# CHITTURI CHINA PITCHAIAH & Co.,

KIRANA & GENERAL MERCHANTS

***VIJAYAWADA-1***

**(Krishna Dt.)**

# నిజాలు!

★ ఎవరినీ నమ్మలేని మనిషి ప్రశాంతంగా జీవించలేడు.

★ స్వార్థంతో కూడిన 'స్నేహం' స్నేహం కాదు, వ్యాపారం అవుతుంది.

★ నిజమైన రచయిత మనసు ప్రతి చిన్న సంఘటనకీ కదలిపోతుంది.

★ ప్రేమించటం ఎంత తేలికో - ద్వేషించడమూ అంతే తేలిక!

★ పోతే తిరిగి రానిది మానం - ప్రాణం.

—'రవిశంకర్'

సంహారకారినై దారిలో అడ్డగా దుడ్డు కర్ర ఖరీదుచేశా. సరాసరి వెళ్ళి గోపాలం అనిపిలిచా, ఆ పళంగా వాడి కపాలం సెంటర్‌లో వడ్డించా. ఎర్రని నెత్తురు చిమ్ముతున్నది. రెగ్యులర్‌గా వచ్చేశాకొన్ని గంటలయ్యాక పోలీసువారు యీ రచనాగ్రేసరుడ్ని ఆహ్వానించారు.

హాస్యగాని హాస్య ప్రయత్నం గాని శిక్షాస్మృతి ప్రకారం నేరమే. న్యాయశాస్త్రం ప్రీతివల్ల కఠినంగానే వుంటుంది. యల్లయ్యను పుల్లయ్య ఖూనీచేస్తే 'లా' పుల్లయ్య కుత్తుక తీసేస్తుంది. ఆ సంగతి తెల్సు. నేను నా రచయితల తరఫున యీనాటి కంపోజిటర్స్‌ను నామరూపాలు లేకుండాచేస్తే ఆవేశంలో జరిగిన సంఘటనను న్యాయస్థానం అంత తేలికగా పోనివ్వదని తెల్సు. సంఘం గర్హిస్తుంది న్యాయస్థానం శిక్షిస్తుంది. అదీ తెల్సు. ఇన్ని తెల్సే చేశా.

ప్రాసిక్యూషన్ గట్టిసాక్ష్యం పెట్టింది. కవులు మిత్రులు యీ విశృంఖలతకి సంకెళ్ళుపడి తీరుతాయని లోలోన మురుస్తున్నారు సువర్ణకంకణం తొడిగిన చేతికి యినప మురుగులు పెట్టబోతున్నారని బంధు ద్రోహాలు నేను చూస్తున్నాను. తీర్పు చెప్పగానే ఫిర్యాదుని బ్యాండు మేళంతో వూరేగిద్దామని చాలామంది సాక్షులు శ్రమజీవులు కోర్టుకాంపౌండులో వెల్లకింద వున్నారు.

"ఉత్తరసాక్ష్యం వుందా?" అని న్యాయాధికారి ప్రశ్నవేశాడు. "ఉత్తర సాక్ష్యం లేదు, దక్షిణసాక్ష్యంలేదు. తూర్పుతిరిగి నిలుచున్నాను" అన్నాను. "అడిగిన దానికి చెప్పు అనవసరపు ప్రసంగం చేయకు" అని కోర్టుభాషలో కోప్పడి, "అయితే ఈ నేరంవిషయం యేమంటావ్" అన్నాడు. "ఈ ముద్రారాక్షసుడు రెక్‌లెస్‌గానో డెలిబరేట్‌గానో యీ రచయితకు తీరని అపచారం చేశాడు. వొళ్ళుమండి ఆగ్రహావేశంతో యావత్ రచయితల తరఫున పూజచేశా. ఆ యుద్ధాయుధం వుంది. ఫిర్యాది మీ యెదుట వున్నాడు..."

"ఆగు! అనవసరంగా వాగకు. కామ్‌కవీ. ఏ మోటివ్‌నోబుల్. గొప్ప ఘనకార్యం చేశావ్. — అయినా నీకు మరి చెప్పబోతున్నారులే నేనో గ్రంథం ప్రకటించా 'న్యాయం - ధర్మం' అని. అందులో సత్యంవద, ధర్మంచర అని వ్రాశారు. ఏం చేస్తే పాపం వుంది? గాడ్ ది గుడ్ అని నే వ్రాస్తే గాడ్డిగుడ్ అని కలిపేస్తారు పరిత్రాణాయ రచయితానాం, వినాశాయచ కంపోజిటరానాం సంభవించావు. ఆగ్రహావేశంతో దేహశుద్ధిచేశావ్. నీవు నిర్దోషివి. కామేశ్వర సోమయాజీ ఎలియాస్ కపికామా ... కేసు కొట్టేశా, అని అధికారి తీర్పు చెప్పి దిగాడు. ఏదీ, కరచాలనం చేయ్ అంటూ వరండాలో న్యాయాధికారి నన్ను కల్సుకొని నాకు షేక్‌హాండ్ చేశాడు. నేను నరుడని మీరే నారాయణులు అని గీతాభాషలో అన్నా నవ్వుతూ కారెక్కాడు

ఇహ రచయితలు సవితాలోకం పూలమాలలతో ముంచెత్తారు. ఇచ్చిన అడ్వాన్సు వదులుకొని ఫిర్యాది దొడ్డిదారిన దూసుకున్నాడు మా వాళ్ళు ఆనందమేళంతోనే నన్ను పురవీధులలో వూరేగించారు. రాక్షసాంతకం కొరకు అవతరించిన రచయితకే సర్కిల్ ముఖ్య సెంటర్‌లో సిమెంటు విగ్రహం ప్రతిష్ఠించారు. రచయితలందరూ చందాలు వేసుకొని. పేటులాటరీలలో ఛాన్సు తగిలితే కంచు విగ్రహం కూడా మరోచోట పెద్దామన్న ఆలోచన లేకపోలేదు. విగ్రహాలవాడలో విగ్రహాలు ఎన్ని వెల్సినా ఇంకా కొరతే. ఆ దెబ్బతిన్న కంపోజిటర్ కూడా రోజూ దిశలో పోతూనో ఏటి ఒడ్లో పోతూనో నా విగ్రహానికి ప్రదక్షిణం చేయక తప్పట లేదు. గాయమే కాకుండా పరాభవం కూడా!